సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 75 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 06.07.2025

భద్రకాళి శరణం మమ

- ఉదయం నీలాక్రమంలో.. సాయంత్రం నిత్యానిత్యా క్రమంలో.

వరంగల్, మన చౌరాస్తా : వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు శనివారంతో 10వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం పూర్తి చేసిన అనంతరం అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని జ్యోతిశ్శాస్త్రం ప్రకారం దశమీ తిథికి అధిదేవత యముడు, ఈ తిథికి దశమహావిద్యలలోని కాళీక్రమాన్ని అనుసరించి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని నీలా క్రమంలో అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారు అధిదేవ, ఈమె యముని యొక్క సంహార శక్తి, ఈ క్రమంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని, ఆరాధించిన వారిని మృత్యువు బాధించదని, భక్తులు దీర్ఘమైన ఆయుష్యును కలిగియుంటారని, ఈతి బాధలు భక్తుల దరిచేరవని, ఇహపర సౌఖ్యాలను ఈ నీలా అమ్మవారు ప్రసాదిస్తుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. అలాగే షోడశీ క్రమాన్ని అనుసరించి అధిదేవత నిత్యా భక్తులకు శాశ్వతమైన ఆనందాన్ని ప్రసాదిస్తుంది. ఈ మాతను నిత్యా నిత్యా క్రమంలో అలంకరించినట్లు ఆయన తెలిపారు.

మట్టిలో మాణిక్యాలు

- జనగామ జిల్లా నుంచి త్రిబుల్ ఐటీకి 49 మంది విద్యార్థులు
- అభినందించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, మన చౌరాస్తా :

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ త్రిబుల్ ఐటీ ఆరు సంవత్సరాల కోర్సుకు విడుదల చేసిన ఎంపికైన జాబితాలో జనగామ జిల్లాకు చెందిన 49 మంది విద్యార్థులు ప్రవేశం పొందబోతున్నారు. ఇందులో కొడకండ్ల మండలం నుంచి అత్యధికంగా 15 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. జాఫర్ గడ్ మండలం నుంచి పది మంది, ఘనపూర్ నుంచి ఐదుగురు, లింగాలఘణపురం, చిల్పూర్, జనగామ, బచ్చన్నపేట మండలాల నుంచి ముగ్గురు చొప్పున, దేవరుప్పుల, పాలకుర్తి మండలాల నుంచి ఇద్దరు చొప్పున మిగతా మండలాల నుంచి ఒకరి చొప్పున ప్రవేశం పొందబోతున్నారు. తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ కొడకండ్ల నుంచి అత్యధికంగా 15 మంది, తెలంగాణ ఆదర్శ పాఠశాల కొడకండ్ల నుంచి ఐదుగురు మంది విద్యార్థులు ఎంపికయ్యారు. మొత్తంగా జిల్లా నుంచి 49 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి కలెక్టర్ రిజ్వాన్ బాషా ఎంపికైన 49 మంది విద్యార్థులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా జిల్లా నుంచి ఎక్కువ మంది విద్యార్థులు సాంకేతిక విద్య పొందడానికి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలని, ఇందుకు ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివించి పదో తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు సాధిస్తే త్రిబుల్ ఐటీ బాసరలో మన జిల్లా అధిక స్థానంలో సీట్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల వెన్నంటి ఉండి ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని, తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు.

wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

బీఎల్‌వోలు తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలి

అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

పాలకుర్తి, మన చౌరాస్తా : ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆదేశానుసారం బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ సూపర్ వైజర్లకు ట్రైనింగ్ పాలకుర్తి నియోజక వర్గంలో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓటరు నమోదు అధికారి, అదనపు కలెక్టర్ బి.రోహిత్ సింగ్ హాజరై మాట్లాడారు. బూత్ లెవెల్ అధికారి తన విధులు ఎలా నిర్వర్తించాలి, ఓటర్లకు అవగాహన ఎలా కల్పించాలని వివరించారు. ప్రతి బీఎల్ఓ తమ విధిని సక్రమంగా నిర్వహించాలని, ఓటర్లకు అవగాన కల్పించాలని ఓటర్లకు అందుబాటులో ఉండాలని వివరంగా చెప్పారు. సమావేశంలో మండల తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

11న మున్సిపాలిటీ ముందు ధర్నా

జనగామ, మన చౌరాస్తా : ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 11న మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్టు సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ తెలిపారు. సీపీఎం ఇంటింటి సర్వే యాత్రలో భాగంగా శనివారం పట్టణంలోని 5వ వార్డులో ఆయన తమ కార్యకర్తలతో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచి రోజు మోరీలు తీసి దోమల నివారణకు పాగింగ్ చేయాలని కోరారు. అంతర్గతంగా సిసి రోడ్లు వేయాలని, వార్డులో ప్రజా సమస్యలు పరిష్కరించాలని, కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పందిల్ల కళ్యాణి, బూడిది ప్రశాంత్, పట్టణ నాయకులు ధరావత్ మహేందర్, ఎండి మైబెల్లి, సుగుణ, మబ్బు రేణుక, మమత, మహేందర్, మల్లేష్, కనకయ్య, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత, పచ్చదనంపై దృష్టి పెట్టాలి

- ఫ్రైడే.. డ్రైడే నిరంతరం తప్పక నిర్వహించాలి
- సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

జనగామ, మన చౌరాస్తా : రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాలోని స్వచ్ఛదనం, పచ్చదనంపై చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. జనగామ జిల్లా నుంచి డీపీవో స్వరూప, డీఆర్డీవో వసంత, జిల్లా పరిషత్ సీఈవో మాధురీ షాతో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగించాలని, మురుగు కాలువలు శుభ్రపరచాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి జ్వరాలు సోకకుండా సిబ్బంది అందుబాటులో ఉండాలని అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటూ అపరిశుభ్రత ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. దోమ లార్వా పెరగకుండా ఉండేందుకు నీరు నిలవ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగిస్తూ మురుగు కాలువలను శుభ్ర పరుస్తూ మురికి నీటి కాలువలు, కుంటలలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. తాగునీటి సరఫరాపై ప్రతి నెల 1వ తేదీ, 11వ తేదీ, 21వ తేదీలలో ట్యాంకులను క్లీనింగ్ చేయించి, క్లోరినేషన్ చేయించిన తాగునీటిని సరఫరా చేస్తూ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. జులై 10వ తేదీ లోగా నిర్దేశించిన ఫిట్టింగ్ లక్ష్యాలను సాధించాలన్నారు. అందుకు తగినట్లుగా వన మహోత్సవంలో మొక్కలు నాటేందుకు నర్సరీలో మొక్కలు సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. ఇంటింటికి ఆరు మొక్కలు చొప్పున పంపిణీ చేపట్టేందుకు హోమ్ స్టీడ్ మొక్కలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ డిప్యూటీ సీఈఓ సరిత, అదనపు డీఆర్డిఓ చంద్రశేఖర్, అటవీ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

జనగామ, మన చౌరాస్తా : జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదాంను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, సహాయ అధికారి కలెక్టర్ కార్యాలయం, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో సీపీఎం ఇంటింటి సర్వే యాత్ర

జనగామ, మన చౌరాస్తా : పట్టణంలోని సమస్యలు తెలుసుకునేందుకు సీపీఎం ఇంటింటి సర్వే యాత్ర నిర్వహిస్తోంది. శనివారం మూడో వార్డు బాలాజీ నగర్, జ్యోతి నగర్‌లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిది గోపి మాట్లాడుతూ మూడో వార్డులో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చాలని కోరారు. రోజు మోరీలు తీసి దోమల నివారణకు పాగింగ్ చేయాలని, కోతుల నివారణ చర్యలు చేపట్టాలని, అంతర్గతంగా సీసీ రోడ్లు లేని గల్లీలలో వెంటనే రోడ్లు వేయాలని కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 11న మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గాడి శివ, గుండు శ్రీనివాస్, కాలనీవాసులు మాసం పెళ్లి నరసయ్య, మంగళంపెల్లి లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఉద్యోగులు ఎండి ఖదీర్, అనగాని శ్రీనివాస్, దైతల వేమన, ఎండి నజీమా, భవాని, కరుణ, బైరగోని సుజాత, అరుణ, ఉప్పల సంతోషి, గజ్జల నగేష్, లక్ష్మి, తీగల శ్రీనివాస్ తదితరులు పాల్గొని కాలనీలో వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు ఇబ్బందులను సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు సెయింట్ మేరీస్ విద్యార్థులు

జనగామ, మన చౌరాస్తా : జనగామలోని హైదరాబాద్ రోడ్‌లోని సెయింట్ మేరీస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పి.మనోజ్, ఎ.బౌషిక్, పి.నిఖిల్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ తెలిపారు. జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జనగామలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో సుమారు 500 మంది పాల్గొనగా వీరు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు గుణవర్ధన్, నరసింహ్మ, రాజు, హేమలత విద్యార్థులకు అభినందించారు.

అక్రమ ఇంటి నిర్మాణాన్ని తొలగించాలి

బచ్చనపేట, మన చౌరాస్తా : మాజీ సర్పంచ్ గందమల్ల ఇస్తారి అక్రమంగా నిర్మిస్తున్న ఇంటిని తొలగించగలరని గందమల్ల పంశానికి చెందిన వారందరూ శనివారం ధర్నా నిర్వహించారు. బచ్చన్నపేట గ్రామానికి చెందిన గందమల్ల వారి అందరికి సంబంధించిన ఖాళీ స్థలంలో ఇస్తారి అక్రంగా ఇల్లు నిర్మస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో గందమల్ల కుటుంబ సభ్యులు నరేందర్, పూర్ణచందర్, భాస్కర్, కిష్టయ్య, జంపయ్య, భిక్షపతి, శ్రీను, మహేష్, చందు, నరేష్, మల్లేశం, నరసింహులు, ప్రవీణ్, పవన్, నాగరాజు, వినయ్, నరసింహులు, ఎల్లమ్మ, కనుకమ్మ, ఎల్లమ్మ, జగదాంబ, కమలమ్మ, మాదవి, నవనీత, గాలమ్మ, శోభ,బాలమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూలులో ప్రత్యక దృష్టి

అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వెల్లడి

జనగామ, మన చౌరాస్తా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా జనగామ పట్టణంలోని అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలను సర్వే నిర్వహించి పన్నుల వసూళ్లను చేపట్టినట్లు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. 2024-25 సంవత్సరానికిగాను 1768 ట్రేడ్ లైసెన్స్‌లు ఉన్నాయన్నారు. వాటి డిమాండ్ రూ.28.13 లక్షలు కాగా ఉన్న ప్రతీ ఒక్క షాపును సర్వే చేసి, ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేసినట్టు చెప్పారు. అంతేకాక 2025-26 సంవత్సరంలో 2125 షాపుల అన్నింటికీ కొలతలు విధించి 150 షాపులకు రీమెజర్‌మెంట్స్ చేసి, ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేస్తూ కొత్తగా 357 లైసెన్స్ లు ఇచ్చినట్టు తెలిపారు. జనగామ పట్టణంలో మొత్తం అసెస్‌మెంట్స్ 15,574 ఇందులో నివాస గృహాలు 12,841 ఉన్నాయని, నివాసేతర గృహాలు 1088, మిక్స్ డ్ గృహాలు 1645 లకుగాను రూ.567.64 లక్షల డిమాండ్ ఉందన్నారు. భువన్ సర్వేలో భాగంగా పట్టణంలో 2,730 గృహాలను రీఅసెస్‌మెంట్ చేయగా రూ.44.89 లక్షల డిమాండ్ పెంచడం జరిగినదని, కొత్తగా అసెస్‌మెంట్స్ చేయడం జరుగుచున్నదన్నారు. పట్టణంలో శిథిలావస్థలో, కూలిపోయిన (65) గృహాలను గుర్తించి వాటిని ఆన్‌లైన్ నుంచి తొలగించామన్నారు. భవన నిర్మాణానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలను కోరారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

– కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్

జనగామ, మన చౌరాస్తా : 9న జాతీయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతూ భాగస్వామ్యం అవుతామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ తెలిపారు. శనివారం ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం అధ్యక్షతన జరుగగా శేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో సోషలిజం సెక్యులరిజం పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయవసలే వ్యాఖ్యానించడం దేశ ప్రజలందరినీ అవమానించినట్లే అన్నారు. రాజ్యాంగం రద్దుకు ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై దౌర్జన్యాలు, దాడులు పెరిగిపోతున్నాయని, ఈ అమానవీయ సంఘటనలతో దేశం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు. రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణ ప్రభుత్వ సంస్థల పరిరక్షణ కోసం 9న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మేలో సామాజిక శక్తులు దళిత సంఘాలు మేధావులు సమైక్యంగా పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల లలిత, మబ్బు ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి గండం యాదగిరి, కాకర్ల బాబు, జిల్లా నాయకులు బొట్ల శ్రావణ్, ఎండి హతియా, సుల్తానా, గోగుల లక్ష్మీ, కాకర్ల రమేష్, గండమల మనోహర్, మచ్చ సంధ్య, కొమ్ము శిరీష, పికిలి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



వరంగల్, మన చౌరాస్తా : ఎంజీఎం హాస్పిటల్ అవుట్ పోస్ట్ ఎదురుగా పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని ఎంజీఎం వార్డు బాయ్స్ ఎమర్జెన్సీ వార్డుకి షిఫ్ట్ చేయగా అప్పటికే అతడు చనిపోయాడని వైద్యులు నిర్ధారించినట్లు మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపిరెడ్డి తెలిపారు. చనిపోయిన వ్యక్తి సుమారు 60 సంవత్సరాల వయస్సు, ఆరెంజ్ కలర్ షర్ట్ ధరించి ఉన్నాడని, వివరాలు తెలిసినట్లయితే 8712685058, 8712685005కు ఫోన్ చేయాలని మట్టెవాడ సీఐ తెలిపారు.

ఆడెపు మహేందర్‌కు ఘన నివాళి

వరంగల్, మన చౌరాస్తా : దివంగత సీనియర్ జర్నలిస్ట్, ది హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ దశదినకర్మ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆరేపల్లి సమీపంలోని వీకే గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, బంధు మిత్రులు, సహచర జర్నలిస్టులు హాజరై మహేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు పిన్నా శివకుమార్, గడ్డం కేశవమూర్తి, ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, పాత్రికేయులు గోకరపు శ్యాం, సిరిమల్లె సదానందం, సంపతి ప్రభాకర్, ఉసనగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ సతీమణి ఆడెపు లావణ్య, కుమారుడు సిద్ధార్థ్ లను పరామర్శించారు. మహేందర్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పిన్నా శివకుమార్ భావోద్వేగానికి గురయ్యారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

బచ్చనపేట, మన చౌరాస్తా : నిరుపేదలకు ఆపద వస్తే అన్ని తానై ముందుండి ఆదుకుంటానని సామాజిక వేత్త కోడూరి శివకుమార్ గౌడ్ తెలిపారు. మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన గంపల (పట్నం) బాలవ్వ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న శివకుమార్ గౌడ్ మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నడిమింటి అంజయ్య, బాలయ్య, యాపచెట్టు బాలస్వామి, వెంకటేశం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐశ్వర్, అభిషేక్ బచ్చన్‌ల విడాకుల పుకార్లు

కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమర్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్ ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకా సంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసే ఉంటాం. నా కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదల పట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేం గౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.

రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం..

సౌత్ హీరోలు నార్త్‌లో సినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ప్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహా అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- లీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.



రాజాసాబ్ ముగింపులో

ప్రభాస్

కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైబ్లేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.